

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

సోమవారం

08 సెప్టెంబర్ 2025 పేజీలు : 08




## కోటంరెడ్డిని లేపేస్తే..

విచారణ జరిగిందా.. విచారణ జరుగుతుందా !

విచారణ జరిగేదెప్పుడు ?

రౌడీ రాజ్యానికి కళ్లెం వేసే మగాడు ఎవడు ?

# డబ్బే..డబ్బు!



**నెల్లూరు జిల్లాలో సంచలనం సృష్టించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిని హత్య చేస్తే డబ్బే.. డబ్బు.. అన్న రౌడీలు పథకం వెలుగులోకి రావడంతో జిల్లాలో సంచలన రేపింది. దీని వెనుక కరుడు కట్టిన రౌడీలు.. వీరికి నేతృత్వం వహిస్తున్న ఒక లేడీ డాన్ అరుణ వ్యూహరచన జిల్లాలో రాజకీయ వర్గాల్లో సంచలనం రేపింది. అసలు ఈ విషయంలో ప్రభుత్వ ఉన్నత అధికారులు జోక్యం చేసుకున్నారా.. ఎంత మందిని అదుపులోకి తీసుకున్నారు.. విచారణ జరుగుతుందా.. విచారణలో ఏమి తేలాయి..! విచారణ ఇంకెంతకాలం జరుగుతుంది.. వాస్తవాలు బయటకు ఎప్పుడు వస్తాయి.. అనే సవాలక్ష ప్రశ్నలకు సమాధానం కోసం జిల్లా ప్రజలు ఎదురుచూస్తున్నారు.**



*నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :*

ప్రశాంత జిల్లాగా పేరు గాంచిన నెల్లూరు జిల్లాలో ఏకంగా ఒక శాసనసభ్యున్ని హత్య చేసేందుకు పథక వ్యూహరచన చేశారంటే అందరినీ ఆశ్చర్య పరుస్తుంది. హత్య రాజకీయాలకు దూరంగా ఉండే నెల్లూరు జిల్లాలో సరికొత్త రాజకీయం మలుపు తిరగడంతో నెల్లూరు జిల్లాకు రౌడీ ముద్ర చోటు చేసుకుంది. అసలు ప్రతిరోజు పోలీసులు పోలీసింగ్లో భాగంగా పెట్రోలింగ్ చేయడం అలవాటుగా ఉండేది. ప్రతిరోజు నగరంలో బీట్ కానిస్టేబుళ్లు రాత్రిపూట ఏదో ఒక పాయింట్‌లో బీట్ బుక్ ఏర్పాటు చేయడం.. దానిలో సంతకాలు పెట్టడం.. వాటిని వారంవారం డీఎస్పీ స్థాయి అధికారి పరి శీలించడం జరిగేది. ఇప్పుడు రాత్రి పూట పోలీసింగ్ కరువైందన్న ఆవేదన ప్రజల్లో వ్యక్తం అవుతుంది. అయ్యప్ప గుడి సెంటర్లో తక్కువ వ్యవధిలో ఐదు హత్యలు జరగడం రౌడీల రాజ్యానికి, పోలీసుల బలహీనమైన పనితీరుకు నిదర్శనంగా నిలుస్తుంది. కనీసం ప్రతివారం రౌడీలను ఒకచోట చేర్చి రౌడీ మేళా ఏర్పాటు చేయడం, ప్రతిస్టేషన్ పరిధిలో వారి కదలికలపై నిఘా ఉంచడం గతంలో జరిగేది. ప్రస్తుతం పోలీసు పర్యవేక్షణ బలహీన పడటంతో రౌడీల రాజ్యం తోపాటు, రాజకీయ ప్రేరణ హత్యలు.. ఈ నేపథ్యంలో జిల్లా జైలులో ఉన్న ఒక నేరస్థుడు పెరోల్‌పై రావడం, ఆయన గదిలో అరుణ అనే మహిళ ఉండటం.. దీని వెనుక అధికారులు హస్తమా.. రాజకీయ హస్తమా.. అనేది జిల్లా పోలీస్ అధికారులు విచారణలో తేలాల్సి ఉంది. కరుడుగట్టిన

-మిగతా 2లో

## చంద్రగ్రహణం..
### ఆలయాల మూసివేత

**పున: దర్శనం సోమవారం ఉదయం నుంచి..**




8లో

చంద్రగ్రహణం సందర్భంగా నెల్లూరు జిల్లావ్యాప్తంగా ఉన్న దేవాలయాలను మూసివేశారు. ఉదయం నుంచి ఆయా మూల విరాట్‌లకు నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం నుంచే దేవాలయాల తలుపులు మూతవేసేశారు. తిరిగి సోమవారం ఉదయం ఆలయాల శుద్ధి అనంతరం పున: దర్శనం కల్పించనున్నారు.

*- నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :*

**కావలి పట్టణంలో ప్లాస్టిక్ పైపులు, వాటర్ ట్యాంకులు వ్యాపారస్తునిగా కొన్నేళ్ల నుంచి కావలి పట్టణంలో లైసెన్సులు లేకుండా సేల్ టాక్స్ వారు ఎవరైనా వస్తే అంతో ఇంతో ఇచ్చి మాఫీ చేసుకుని వెళ్లడం ఆనవాయితీగా మారింది. ఇతని అక్రమ వ్యాపార సామ్రాజ్యానికి సేల్ టాక్స్ వారు సహకరిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.**



## అక్రమ వ్యాపారులకు..
# ఆద్యం పోస్తున్నదెవరు

### తనిఖీల లోపమా.. లేక కమర్షియల్ టాక్స్ అధికారుల ఉదాసీనత

*కావలి, మేజర్‌న్యూస్ :*

కావలి ట్రంకు రోడ్‌లోనే భాష్యం స్కూలు ఎదురుగా ఒక పెద్ద ప్లాస్టిక్ పైపుల వ్యాపారం కోట్లల్లో నిర్వహిస్తున్నారు. వ్యాపారి అధినేత కొన్ని సంవత్సరముల నుండి లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. అయితే ఇతనికి ఇంకొక బ్రాంచ్‌ను గుర్రంవారి వీధిలో అక్రమ కట్టడాలతో బహుళ అంతస్తు నిర్మిస్తున్నారు. దానిలో కూడా లైసెన్సు లేకుండా నెలకు సుమారు 50 లక్షల నుండి కోటి రూపాయలు వరకు వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం. కమర్షియల్ ట్యాక్స్‌వారు ఎందుకు వీరిపై ఉదాశీనత ఎందుకు చూపిస్తున్నారనే ప్రశ్న ప్రజల్లోనూ మిగిలిపోయింది. అసలు కమర్షియల్ ట్యాక్స్ వారు కావలిలో ఉన్నారా.. లేదా.. అనే అనుమానం కూడా ఎత్తడం అవడంలో సందేహమే లేదు. ఇలాంటి వ్యాపారస్తులు కావలిలో కోకొల్లలుగా ఉన్నారు. వారిని నిరోధించే అధికారులే లేకపోవడంతో విచ్చలవిడిగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ చీకటి వ్యాపారాలు చేస్తున్నారు. వీరిని ఎవరైనా ప్రశ్నిస్తే.. మంత్రి అండదండలు ఉన్నాయని, అధికారులను సైతం బెదిరిస్తున్నట్లు సమాచారం. కావున కావలి సేల్‌టాక్స్ అధికారులు ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపించి.. తనిఖీలు నిర్వహించి.. చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# ఐక్య ఉద్యమాలు నిర్మిద్దాం..

## సీఐటీయూ నెల్లూరు రూరల్ 4 మహాసభలో పిలుపు





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఏర్పడిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు టీవీవీ. ప్రసాద్ తెలిపారు. నెల్లూరు రూరల్ సీఐటీయూ 4వ మహాసభ వేదయపాలెం, ఎంవీఎస్ కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ మహాసభలో టీవీవీ ప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు రద్దుచేసి కార్పొరేట్లకే కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోర్సును తీసుకొని వచ్చిందని, దీనికి వ్యతిరేకంగా కార్మికుల ఐక్యం చేసి పోరాడుతామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తానా అంటే రాష్ట్రంలోని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తందాన అంటుందని పేర్కొన్నారు. కేంద్రం రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్న కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశ్నించకపోవడం సిగ్గుచేటు అన్నారు. పోలవరం నిర్మాణానికి, రాజధాని నిర్మాణానికి, వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం చేస్తున్న కనీసం ప్రశ్నించలేని పరిస్థితుల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయని, విశాఖ ఉక్కు పరిరక్షణకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పరిశ్రమ పేరుతో కర్రేడు ప్రాంతంలో బలవంతపు భూసేకరణకు ప్రభుత్వం పూనుకోవడం సీఐటీయూ ఖండిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో సంపత్ కుమార్, మాలకొండయ్య, నాగేశ్వరరావు, రంగయ్య పాల్గొన్నారు.

**సిఐటియు రూరల్ నూతన కమిటీ ఎన్నిక :**

అనంతరం సీఐటీయూ రూరల్ నూతన కమిటీ 35 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 15 మంది ఆఫీస్ బేరర్స్‌గా, 35 మందితో కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.సుధాకర్, కే.పెంచల నరసయ్య, కోశాధికారిగా ఎస్కే ఖాజావలి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆఫీస్ బేరర్స్‌గా కొండా ప్రసాద్, కెవి శివాజీ, పి నరసింహారెడ్డి, ఏ దేశమూర్తి, ఎండి అబ్దుల్ అజీజ్, శరత్ బాబు, సిహెచ్ సుజాతమ్మ, ఎస్కే శంషాద్, పి నర్సింహారెడ్డి, బి అంజిరెడ్డి, ఎస్‌కే ఖలీల్, డీ లవన్ కుమార్, ఎస్కే సంగానీ బాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కోటంరెడ్డి లేపేస్తే.. డబ్బే..డబ్బు !

(మొదటి పేజీ తరువాయి)



నేరస్తుడు శ్రీకాంత్‌కు పెరోల్ మంజూరు చేయడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల పాత్రపై అనుమానాలు రేకిసిస్తున్న నేపథ్యంలో, వచ్చిన శ్రీకాంత్ గదిలో అరుణ అనే మహిళ ప్రత్యక్షం కావడం.. హత్యా రాజకీయాలు కొత్తపుంతలు తొక్కుతోంది. అయితే సంఘటన జరిగి వారంపై కావస్తుండడంతో అటు పోలీసులు మౌనం, ఇటు ప్రజాప్రతినిధులు మౌనం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటనేది ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒక శాసనసభ్యుడికి రక్షణ లేని పరిస్థితి ఉంటే.. ఇక సామాన్యుడికి రక్షణ ఏముంటుందన్నది ప్రజలలో నెలకొన్న భయాందోళన పరిస్థితి ఉంది. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిపై హత్యా పథకం ఎవరు చేశారన్న.. అసలు విషయం ఎప్పుడు తేలుతుం దో నని ప్రజలు ఆసక్తిగా చూస్తున్నారు. దీనిలో పలు అనుమానాలు బయటికి వచ్చినప్పటికీ విచారణలో మాత్రమే అసలు విషయం తేలాల్సి ఉంది. కొంతమంది తెదేపా నాయకులు కుట్ర పనేనని, మరి కొంత మంది ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరుడు హస్తముందని, కాగా ఎమ్మెల్యే కొటంరెడ్డి అధికార పార్టీ నాయకుల హస్తం ఉందని ప్రకటించడంతో ఒక్కసారిగా జిల్లా రాజకీయాల్లో వేడెక్కాయి. పోలీసుల మాత్రం విచారణ సాగిస్తామని చెబుతున్నప్పటికీ.. ఆ విచారణకు ఇంకెంతకాలం సమయం పడుతుందని, అసలు ఈ కేసుపై సమగ్ర దర్యాప్తు జరిగి విచారణలో వాస్తవాలు ఎప్పుడు బహిర్గతమవుతాయని జిల్లా ప్రజలు ఎదురుచూస్తు న్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎంత మంది రౌడీలను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో తేలిన విషయాలు ఏమిటి ? అనే విషయాలను పోలీసు అధికారులు ఎప్పుడు ప్రజలకు బహిర్గతం చేస్తారనే ఆతృత నెలకొంది. జిల్లాలో శాంతి భద్రత పర్యవేక్షణను ఇకనైనా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని.. అది ఎలాంటి రౌడీయిజమైనా అణచివేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ముందుకు సాగని గృహ నిర్మాణం

- 18.6 శాతం మాత్రమే నిర్మాణాలు పూర్తి
- ఎస్సీ, ఎస్టీ, బిసిలకు నిధులు పెంచినా ఫలితం శూన్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలంలో ఏడాదిన్నరకాలంగా మంజూరైన పక్కాగృహాల నిర్మాణం పరిస్థితి చూస్తుంటే ఏమాత్రం ముందుకు సాగడం లేదు. మండలంలోరిటీవల పరిశీలిస్తే కేవలం 18.6శాతం గృహాలు మాత్రమే పూర్తికాగా 24 గృహాల పనులు ప్రారంభం కాకపోగా 352గృహాలు పునాదులకే పరిమితమై ఉన్నాయి. నుడా, పిఎంఏవై పథకాల ద్వారా ఆత్మకూరు మండలానికి 2024-25 ఆర్థికసంవత్సరంకుగాను 569గృహాలు ప్రభుత్వం నుండి మంజూరయ్యాయి. మండలంలోని అప్పారావుపాళెంకు 6, ఆరవేడుకు 1, బండారుపల్లికి 26, బట్టేపాడుకు 34, బోయలచిరువెళ్ళకు 55, చెర్లోయడవల్లికి 45, దేపూరుకు 2, కరటంపాడుకు 59, మహిమలూరుకు 105, మురుగుళ్ళకు 21, నాగులపాడుకు 4, నల్లపురెడ్డిపల్లికి 7, నారంపేటకు 8, నువ్వురుపాడుకు 8, పడకండ్లకు 23, పమిడిపాడుకు 4, రావులకొల్లుకు 3, వాసిలికి 76, వెన్నవాడకు 5 ఇళ్ళు మంజూరయ్యాయి. అందులో 106గృహాల నిర్మాణాలు పూర్తికాగా 24 నిర్మాణాలు ప్రారంభం కాలేదు. 352గృహాలు పునాదులకన్నా తక్కువలో నిలిచిపోయి ఉన్నాయి. 35గృహాలు పునాదుల స్థాయిలో, 9గృహాలు లింటిల్‌లెవల్‌లో, 19గృహాలు రూఫ్‌లెవల్‌లో, 27గృహాలు శ్లాబ్‌లెవల్‌లో ఉన్నాయి. ప్రభుత్వం ఒక్కో గృహానికి 1.80లక్షల రూపాయలు వంతున మంజూరు చేస్తుండగా ఇటీవల అదనంగా బిసిలు, ఎస్సిలకు 50వేలరూపాయలు, ఎస్టిలకు 70వేల రూపాయల వంతున మంజూరుచేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయినా గృహనిర్మాణంలో పురోగతి అత్యంత నీరసంగా కన్పిస్తోంది. కాగా మండలంలో గృహాలు మంజూరు చేయాలంటూ ఆన్‌లైన్‌లో 919మంది దరఖాస్తులు చేసుకోగా వారిలో 569మందిమాత్రమే తగిన డాక్యుమెంట్లు జతపరచగా మిగతావారు జతపరచలేదు. మండలంలోని అప్పారావుపాళెంలో ఆరుగృహాలకుగాను 2పూర్తయ్యాయి. ఆరవేడులో 1గృహంకాగా అది పూర్తయింది. బండారుపల్లిలో 26కుగాను ఒక్కటికూడా పూర్తికాలేదు. బట్టేపాడులో 34గృహాలకుగాను 3పూర్తయ్యాయి. బోయలచిరువెళ్ళలో 55గృహాలకుగాను 9పూర్తయ్యాయి. చెర్లోయడవల్లిలో 45గృహాలకుగాను 15పూర్తయ్యాయి. దేపూరులో 2ఇళ్ళకుగాను ఒక్కటికూడా పూర్తికాలేదు. కరటంపాడులో 59గృహాలకుగాను 3పూర్తయ్యాయి. మహిమలూరులో 165గృహాలకుగాను 17పూర్తయ్యాయి. మురుగుళ్ళలో 21గృహాలకుగాను ఆరు పూర్తికాగా నాగులపాడులో నాలుగు గృహాలకుగాను ఒక్కటి కూడా పూర్తికాలేదు. నల్లపురెడ్డి పల్లిలో 7గృహాలకుగాను ఐదు పూర్తయ్యాయి. నారంపేటలో 8గృహాలకుగాను ఒక్కటి కూడా పూర్తికాలేదు. నువ్వురుపాడులో 8గృహాలకుగాను నాలుగు పూర్తయ్యాయి. పడకండ్లలో 23 ఇళ్ళకుగాను 9పూర్తికాగా పమిడిపాడులో 4ఇళ్ళకుగాను నాలుగు పూర్తికాగా రామస్వామిపల్లిలో 17కుగాను ఒక్కటి, రావులకొల్లులో 3కుగాను 3, వాసిలిలో 76కుగాను 18, వెన్నవాడలో 5కుగాను 3పూర్తయ్యాయి. అర్హులందరికీ అవసరమైనన్ని గృహాలు మంజూరుచేయించేందుకు ఆత్మకూరు అభివృద్ధిప్రదాత, రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సిద్ధంగా ఉండగా గృహాలను వెంటనే ప్రారంభించి పనులు పూర్తిచేయాలని పదేపదే అధికారులు కోరుతున్నా ఆత్మకూరు మండలంలో గృహనిర్మాణం అత్యంత నత్తనడకన సాగుతోంది. మరి పురోగతి లభిస్తుందో లేదో చూడాల్సి ఉంది. అదీగాక లబ్దిదారులకు గతంలో లేఅవుట్‌లలో స్థలాలు కేటాయించి ఉన్నా వారు స్వంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు కూడా ప్రభుత్వం అవకాశం కల్పించింది. అయినా లక్ష్యసాధనలో ఫలితం నిరాశాజనకంగా ఉంది.

# మారంరెడ్డి పల్లె సొసైటీని ఆదర్శ సొసైటీగా తీర్చిదిద్దండి : ఎమ్మెల్యే



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మారంరెడ్డి పల్లి సహకార సొసైటీని జిల్లాలోనే ఆదర్శ సహకార సొసైటీగా తీర్చిదిద్దాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలిపారు. ఆదివారం నూతన చైర్మెన్‌గా ఎన్నికైన సోమన బోయిన రాజశేఖర్ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. తొలుత సోమన బోయిన రాజశేఖర్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే ఖమ్మం విజయరామరెడ్డి ఇరువురు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని తెలిపారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు సమయం వచ్చినప్పుడు న్యాయం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాబోయే మూడు నెలల కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త నాయకులు సమిష్టిగా పనిచేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు. మండలంలోని 14 పంచాయతీలలో కార్యకర్తలు బలంగా ఉన్నారని నాయకత్వ సమస్యలు కొన్ని చోట్ల ఉన్నాయని తెలిపారు. మండలస్థాయి నాయకులు కూర్చుని ప్రతి పంచాయతీలో సమిష్టిగా కూటమినేతలతో ఎప్పటికప్పుడు చర్చించి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకోవాలని తెలిపారు. మండలంలో జనసేన ,బిజెపి, రెండు పార్టీలను కలుపుకొని తెలుగుదేశం పార్టీ బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని కోరారు. జరనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 14 పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ కోటమి పార్టీలు అధికారంలోకి రావాలని తెలిపారు. ఈ ప్రాంతానికి సాగునీరు తాగునీరు వచ్చే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నానని తెలిపారు. మరుగున పడిపోయిన సీతారాంసాగర్, సాధ్య సాధ్యాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుని పోతానని తెలిపారు . సోమశిల జలాలను ఉదయగిరి నియోజకవర్గానికి రప్పించేందుకు అధికారులతో ఎస్టిమేషన్ వేయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, బిజెపి కన్వీనర్ కదిరి రంగారావు, సీతారాంపురం మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాజులపల్లి చంద్రారెడ్డి, వెంగల శెట్టి వెంకటేశ్వర్లు, ముత్తంశెట్టి చెన్నకేశవులు, బీసీ నాయకుడు సింగాల నాగేష్, యువ నాయకులు పసుపులేటి వికాస్ బాబు, మండల అధ్యక్షుడు కప్ప ప్రభాకర్ రాజు, మండల జనసేన నాయకుడు భోగినేని కాశి రత్తయ్య అలియాస్ గాంధీ, బండి రవికుమార్ యాదవ్, ఊట చెరువు చైర్మన్ నీలి రత్తయ్య, గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు, ఉదయగిరి, దుత్తలూరు మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో వేసవిని తలపిస్తున్న ఎండలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలో, ఈప్రాంతంలో ఎండలు నాలుగైదు రోజులుగా మండిపోతున్నాయి. వేసవికాలాన్ని తలపిస్తున్నాయి. సెప్టెంబర్‌నెలలో కూడా అధికంగా ఎండలు కాస్తున్నాయి. తుపాన్‌లు, అల్పపీడనాలని గత నెలరోజులుగా అడపాదడపా హెచ్చరికలు వచ్చినా ఇక్కడ మాత్రం ఆకాశం మేఘావృతం కావడమే తప్ప వానచినుకు రాలలేదు. ఆదివారం పరిశీలిస్తే వేసవితీవ్రత 39డిగ్రీలుగా నమోదైంది. నాలుగునెలల క్రితమే రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించినా ఆత్మకూరు ప్రాంతంలో మాత్రం ఎండలు తీవ్రంగా ఉన్నాయి. ఈ ఎండల తీవ్రతతో ఉదయం 10గంటల నుండే వీధులన్ని నిర్మానుష్యంగా ఉంటున్నాయి. అవసరమై రాకపోకలు సాగించే వారి పరిస్థితి అత్యంత ఇబ్బందికరంగా, ఆందోళనకరంగా ఉంటోంది. తరచూ విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలుగుతుండడంతో ఉక్కపోతతో జనాలు అల్లాడుతున్నారు. చంటిబిడ్డలను ఏదేని హాస్పిటల్స్‌కు లేదా ఇతరత్రా తీసుకెళ్ళాలంటే తల్లిదండ్రులు తీవ్రంగా ఆందోళనకు గురవుతున్నారు. అప్పడప్పుడూ ఉరుములు, పిడుగుల హెచ్చరికలతో జనాల జీవనంఅత్యంత ఆందోళనకరంగా ఉంటోంది. కాగా రాష్ట్ర విపత్తుల నిర్వహణా సంస్థ మాత్రం ఉరుములు, పిడుగుల హెచ్చరికలసమయంలో తగు జాగ్రత్తలు పాటించాలని చెబుతూనే ఉన్నారు.

వానాకాలంలో కూడా ఎండాకాలపు హెచ్చరికలు కూడా వస్తున్నాయి. ఈఎండల్లో వైద్య,ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎండతీవ్రత, వడగాడ్పుల సమయంలో అవసరమైన ప్రాథమిక చికిత్సలకు అందుబాటులో ఉండాలని కోరుతున్నారు.

# అట్రాసిటీస్ కేసులను నీరుగారుస్తున్న పోలీసులు : కేవీపీఎస్



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** తిరుపతి, నెల్లూరు, ఒంగోలు జిల్లాలలోని అట్రాసిటీస్ బాధితులతో న్యాయవాదుల విచారణ సమావేశం ఒంగోలులోని ఎల్బీజీ భవనంలో కెవిపిఎస్ నాయకులు అట్లూరి రాఘవులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కెవిపిఎస్ నెల్లూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య, ఆలూరు తిరుపాలు మాట్లాడుతూ.. ఇటీవల నెల్లూరు జిల్లాలో మనుబోలు మండలంలోని వీరంపల్లి గ్రామంలో గుండు పోగు మీరమ్మపై ఆనాల శీనయ్య చేసిన దాడి, గుండెపోగు వేణుపై మన్నవరపు రఘురామయ్య, ఆనాల రాంగోపాల్‌లు చేసిన దాడి చేజర్ల మండలంలో లింగంగుంట వసంతమ్మపై చలమల సుబ్బారెడ్డి దాడి, ఆత్మకూరు రూరల్ మండలంలో పేర్నపాటి విజయ్ పై గుండుబోయిన నరసింహులు దాడి, బోగోలు మండలం తెల్లగుంట గ్రామం దళిత వాడపై దాడులు జరిగాయని, ఇలా వరసగా దళితులపై దాడులు జరుగుతున్న ఘటనలపై ఎఫ్ఐఆర్ కాపీలను పరిశీలించిన లాయర్లు తెలియజేస్తూ ముద్దాయిలపై అట్రాసిటీస్ కేసులు కట్టడంలోనే పోలీసులు ఫిర్యాదు చేసిన వారిపైనే వివక్ష చూపించి అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గి నాన్ బెయిలబుల్ కేసులు వర్తించకుండా 7 సంవత్సరాల లోపు శిక్షలు పడే బెయిలబుల్ కేసులు కట్టి 41ఏ నోటీసులు ఇచ్చి నిందితులను కాపాడుతున్నారని అన్నారు. నిందితులకు కఠిన శిక్షలు లేకపోవడంతో దళితులపై దాడులు పురావృతమవుతు న్నాయని, కాబట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిటీ సిఫార్సులను అమలు చేసి ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలో కలెక్టర్ మండలాలలో రెవెన్యూ అధికారికి పోలీస్ స్టేషన్ ఎస్ఐ అట్రాసిటీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి, కుల వివక్ష, దళితులపై జరుగుతున్న దాడుల గురించి నిందితులకు పడే శిక్షలు గురించి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు జి.సుధీర్, కెవిపిఎస్ నాయకులు బీసీ భాస్కర్ గుండు పోగు మీరమ్మ, గుండెపోగు వేణు, లింగంగుంట వసంతమ్మ, కురపల్లి పెంచలరావు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనకాలనీలో ఉచిత షుగర్‌పరిక్షలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి గిరిజనకాలనీలో మంగళవారం స్థానిక అపోలోక్లినికల్‌ల్యాబ్ నిర్వాహకులు షేక్ సంధాని దాదాపు 50మందికి షుగర్‌వ్యాధి నిర్ధారణ రక్తపరిక్షలను ఉచితంగా చేశారు. ఆత్మకూరులో బీడీ కార్మికులు, జర్నలిస్టులు, అసంఘటితరంగ కార్మికులకు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వహిస్తున్న సంధాని పేదలైన కాలనీవాసులకు ఉచితంగా రక్తపరిక్షలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదవర్గాలకు తనవంతుగా సేవలందించాలన్న లక్ష్యంగా తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షలు నిర్వహిస్తున్నానని, తరచూ బీడీకార్మికులున్న ప్రాంతంలో, పేదలున్న ప్రాంతంలో తాను అక్కడికే వెళ్ళి వారికి ఉచితంగా రక్తపరిక్షలు నిర్వహిస్తున్నానని పేర్కొన్నారు. రాయితీతోనే రక్తగ్రూపు నిర్ధారణ పరిక్షలు కూడా చేస్తున్నానని సంధాని పేర్కొన్నారు. బీడీ కార్మికులు, ఇతర కార్మికులు తమ ల్యాబ్‌లో రాయితీతో రక్తపరిక్షల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంధాని కోరారు. తాను తమ అపోలో క్లినికల్‌ల్యాబ్‌లో నిరంతరం అందుబాటులో ఉంటానని ఆయన పేర్కొన్నారు.

## గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం జువ్వలదిన్నె వీఆర్వో, వీఆర్ఏలు అందించిన సమాచారం మేరకు జడగోగుల – జువ్వలదిన్నె గ్రామాల మధ్య ఉన్న చిప్పలేరు వాగు బ్రిడ్జి కింద కొద్ది దూరంలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవము నీళ్లలో కొట్టుకొని వచ్చినట్లు తెలియడంతో బిట్రగుంట పోలీస్ స్టేషన్ ఎస్ఐ ప్రభాకర్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని నీటిలో ఉన్న శవాన్ని బయటకి తీసి పరిశీలించారు మృతుని వయస్సు సుమారు 45–55 సంవత్సరాలు కలిగిన మగ వ్యక్తి అయి ఉండి కుడి చేతి ముంజెతిపై నాగులూరి సిగయ్య –సుశీలమ్మ అను పేర్లు ఉండి కుళ్ళిన స్థితిలో ఉంది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బిట్రగుంట ఎస్ఐ తెలిపారు.

## ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కంజ్యూమర్ రైట్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర సలహాదారుడిగా పనిచేస్తున్న పాపన బసిరెడ్డి ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఈయన మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అవార్డు అందుకున్న సందర్భంగా కన్స్యూమర్ రైట్స్ తరుపున ఆదివారం ఉదయగిరిలో కన్స్యూమర్ రైట్స్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు కుడారి తిరుపాల్ ఆధ్వర్యంలో రాష్ట్ర సలహాదారుడు గాపనిచేస్తున్న పి.బసిరెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తిరుపాల్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు వృత్తిలో ప్రతిభ చూపించి ప్రభుత్వంచే ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకోవడంఎంతో ఆనందమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఉత్తమ అవార్డులు మరెన్నో రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు వసంతరావు నీలం సంజీవరెడ్డి సింగవరపు సురేందర్ రెడ్డి, అరుణ కుమారి వేణు యాదవ్ బండి చెంచయ్య వెంకట్రావు రాజేష్ తదితరులు ఉన్నారు.

# అన్నదాత పోరు పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రైతన్నలకు బాసటగా ఈనెల 9వ తేదీ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో చేపట్టనున్న రైతు పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్సిపి ఆఫీసులో ఆదివారం వైసిపి నాయకులతో కలిసి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో రైతులు పడుతున్న ఇబ్బందులను చంద్రశేఖర్ రెడ్డి వివరించారు. కూటమి ప్రభుత్వంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలలో రైతులకు వెన్నుదన్నుగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత వారికి దక్కుతుందన్నారు. రాజశేఖర్ రెడ్డి అందించిన ఉచిత విద్యుత్, అలాగే జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన రైతు భరోసా కేంద్రాలతో రైతులు వ్యవసాయాన్ని లాభసాటిగా నిర్వహించుకున్నారని తెలిపారు. అలాగే రైతు భరోసా కింద ప్రతి ఏడాది రైతులకు 13,500 రూపాయలు అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేన్నారు. ఇలా అనేక పథకాలతో రైతులను ఆదుకున్న ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డి, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాలదేనని తెలిపారు. ఎప్పుడు చంద్రబాబు అధికారంలోకి వచ్చినా రైతులకు నష్టమేనన్నారు. గతంలో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు అతివృష్టి అనావృష్టితో రైతులు నష్టపోయారని రైతులకు యూరియా అందక అవి బ్లాక్ మార్కెట్‌కు తరలిపోవడంతో రైతులు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంతేకాకుండా విత్తనాలు దొరక్క, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక పంటలు ఎగుమతి లేకపోవడంతో రైతులు నిరాశ నిస్పృహలతో ఉన్నారన్నారు. ప్రతి ఎకరాకు రైతు 20వేల రూపాయలు నష్టపోతున్నారని అన్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉంటేనే రైతు సంతోషంగా ఉంటూ అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. అలాంటిది ఈరోజు కూటమి ప్రభుత్వ విధానాల మూలంగా రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ వ్యవసాయ రంగంలో నష్టాలు చవిచూడాల్సి వస్తుందన్నారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు మేరకు రైతులకు సంఘీభావంగా రైతు సమస్యలను ప్రభుత్వానికి వివరిస్తూ ఈ నెల 9వ తేదీ వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో అన్నదాత పోరు కార్యక్రమాన్ని నిర్వహించి రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి మెమోరాండం అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతోపాటుగా అన్నదాతలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆత్మకూరు 'పుర' ఎన్నికలపై చర్చోపచర్చలు ఆరంభం

**▸ రిజర్వేషన్లపై ఉత్కంఠభరిత యోచనలు ▸ ఉత్సాహంగా ఉవ్విళ్ళూరుతున్న అధికారనేతలు**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఎన్నికల కమీషన్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమాయత్తం కావాలని ఇటీవల ప్రభుత్వానికి లేఖ రాయడం, రానున్న జనవరిలోనే ఎన్నికలు జరుగనున్నాయన్న సంకేతాలు వెలువడుతుండడంతో ఆత్మకూరు పురపాలక సంఘ ఎన్నికలపై చరోచపచర్చలు ఆరంభమయ్యాయి. ఆత్మకూరు మున్సిపాలిటీ ఏర్పడ్డాక ఇప్పటివరకు రెండు దపాలు ఎన్నికలు జరుగగా రెండుదపాలు కూడా గిరిజనులకు చైర్మెన్ పదవి రిజర్వు అయింది. ఈదపా రొటేషన్ విధానంలో రిజర్వేషన్ మారనుంది. చైర్మెన్ పదవిని పలువురు ఆశిస్తున్నారు. ఈదపా చైర్మెన్ పదవి ఏ క్యాటగిరికి రిజర్వు అవుతుంది. తమకు అవకాశం దక్కుతుందా లేదా అనే యోచనలు చేసుకుంటుండగా మున్సిపల్ ఎన్నికల గురించి చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈదపా చైర్మెన్ పదవి జనరల్ అయితే అధికారపార్టీ అభ్యర్థి ఎవరు, బిసి లేదా మహిళ అయితే ఎవరు అనే సమాలోచనలు కూడా జోరుగానే ఉన్నాయి. ఈసారి జనరల్ అయితే పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు అభ్యర్థిగా ఉంటారన్న చర్చలు అధికంగా విన్పిస్తు న్నాయి. ఆత్మకూరుకు శాసనసభ్యులుగా ప్రతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆశీస్సులు ఎవరికి లభిస్తాయో అనే చర్చలు కూడా సాగుతున్నాయి. ఇక మున్సిపాలిటీలోని 23వార్డుల రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి, ప్రస్థుత రిజర్వేషన్‌నుబడ్డి ఈదపా ఏవిధంగా మారనున్నాయనే చర్చలు కూడా సాగుతున్నాయి. అధికారపార్టీ నుండి ఆశావహులు అధికంగానే ఉన్నారు. కాగా వార్డుల్లో గతంలో పోటీచేసి ఓటమిచెందినవారు, అదే వార్డులో వైసిపి తరపున గెలిచి టిడిపిలతో చేరినవారిలో ఎవరికి అవకాశం ఈదపా లభించనుందనే విషయం కూడా చర్చించుకుంటున్నారు. ఆత్మకూరు మున్సిపల్‌కౌన్సిల్‌లో బలాబలాలు మారాయి. గత స్థానిక ఎన్నికల్లో 23వార్డులకు గాను రెండు టిడిపి కైవసం చేసుకోగా ఇద్దరు ఇంటిపెండెంట్లు గెలిచినా వారు వైసిపితోనే కొనసాగుతుండేవారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్, మరో ముగ్గురు కౌన్సిలర్లు తెలుగుదేశంలో చేరారు. మున్సిపాలిటీలో 23వార్డులుండగా గత ఎన్నికల్లో షేక్ గౌస్‌బాషా, మాదాల శ్రీనివాసులునాయుడులు తెలుగుదేశం అభ్యర్థులుగా పోటీచేసి విజయం సాధించారు. షేక్ దిల్షాద్‌బేగమ్, దగ్గుమాటి శివకోటారెడ్డిలు వైసిపి రెబల్స్‌గా పోటీచేసి గెలుపొందారు. 19మంది వైసిపి అభ్యర్థులు విజయం సాధించారు. దాంతో అప్పట్లో ఎస్టీ మహిళకు రిజర్వు కాబడిన చైర్‌పర్సన్ స్థానానికి వైసిపికి చెందిన గోపారం వెంకటరమణమ్మ ఎన్నికయ్యారు. వైస్‌చైర్మెన్లుగా వైసిపికిచెందిన షేక్ సర్దార్, డాక్టర్ కె.వి శ్రావణ్‌కుమార్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. కాగా దిల్లాషద్‌బేగమ్, శివకోటారెడ్డిలు ఇండిపెంట్లుగా గెలుపొందినా వైసిపితోనే కొనసాగుతుండేవారు. కాగా వైసిపిలో కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి అనతికాలంలోనే ఆపార్టీపై తిరుబాటు బావుటా ఎగురవేసి తరచూ వైసిపి ఎమ్మెల్యేపైనా, మున్సిపాలిటీలో జరిగిన అవకతవకలపైనా, నిధుల దుర్వినియోగంపైనా విమర్శలు చేస్తూ రెబల్‌గా కొనసాగుతుండేవారు. కాగా సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా, సీనియర్ నాయకులు, ఉమ్మడిరాష్ట్ర మాజీ ఆర్థికశాఖామంత్రి, ఆత్మకూరులో గతంలో అభివృద్ధిప్రదాతగా పేరుగాంచిన ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేశారు. ఆసమయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, గంధళ్ళ వేణు తెలుగుదేశంలో చేరారు. ఆనం రామనారాయణరెడ్డి విజయం సాధించడంతోపాటు రాష్ట్రమంత్రివర్గంలో దేవాదాయశాఖామంత్రి పదవి పొంది కొనసాగుతూ అభివృద్ధి,సంక్షేమం పట్ల ప్రత్యేకశ్రద్ధతో పనిచేస్తున్నారు. దాంతో ఆకర్షితులైన వైసిపి కౌన్సిలర్లు మొలబంటిరాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి(ఇండిపెండెంట్)లు తెలుగుదేశంలో చేరారు. అనంతరం కొద్దిరోజులకు పొడమేకలపెంచలయ్య యాదవ్, షేక్ మహబూబ్‌బాషాలు టిడిపిలో చేరారు. మొత్తం కౌన్సిల్ సభ్యుల సంఖ్య 23కాగా 12వవార్డు వైసిపి కౌన్సిలర్ కొండా యుగలక్ష్మి మృతిచెందగా అక్కడ ఎన్నిక జరగలేదు. దాంతో కౌన్సిల్‌సంఖ్య22కాగా ఇప్పటికే తెలుగుదేశంలో సంఖ్య9కి చేరింది. వైసిపి సభ్యుల సంఖ్య 12కు తగ్గింది. ఇరువురిమధ్య వ్యత్యాసం కేవలం 2కాగా నలుగురు వైసిపి కౌన్సిలర్లు తెలుగుదేశంలో చేరేందుకు సన్నాహాల్లో ఉన్నారని, ఈమేరకు టిడిపి నేతలతో చర్చలు కూడా జరిగాయని, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆమోదం కోసం వేచి ఉన్నారనిచెబుతండేవారు. మున్సిపల్ కౌన్సిల్‌లో పూర్తిమెజారిటీ వైసిపిదికాగా ఏదేని తీర్మానాలు చేయాలంటూ తెలుగుదేశంకు ఇబ్బందిగా ఉండగలదని పలువురు భావిస్తుండేవారు. కానీ పరిణామాలతో ఆపరిస్థితి ఉత్పన్నం కాలేదు. ప్రస్థుతం 22మందిలో 9మంది తెలుగుదేశంపక్షాన, 13మంది వైసిపి పక్షాన ఉన్నారు. ఇక కోఆప్షన్ సభ్యులు ముగ్గురుకాగా ఒకరు రాజీనామా చేయగా ఒకరు తెలుగుదేశంలో చేరారు. ఒక్కరు మాత్రమే వైసిపి పక్షాన ఉన్నారు. ఇక ఎన్నికలు త్వరలో రానున్నయని అధికారపార్టీలో నేతలు తామంటేతామే అభ్యర్థులుగా ఉండాలి, పదవులు పొందాలని ఉవ్విళ్ళూరుతుండగా వైసిపి మాత్రం గుంభనంగా ఉన్నట్లు కన్పిస్తోంది. జనసేన, బిజెపిలు తమకు దామాషాప్రకారం సీట్లు లభించకపోతాయా అని యోచిస్తున్నారు. మొత్తంమీద స్థానిక ఎన్నికల చర్చలు జోరందుకుంటున్నాయి.

## పాఠశాల చుట్టూ కంచె ఏర్పాటు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం కాటేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రహరీ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. పాఠశాలకు ఇంతవరకు ప్రహరీ లేక ఎన్నో ఇబ్బందులు పడుతుండే వారని పాఠశాలలోకి పశువులు జీవాలు వస్తాయని దీంతో పాఠశాల పరిసరాలు కలుషితమవుతున్నాయని అన్నారు. అందుచేత ఏ విధంగానైనా పాఠశాలకు పశువులు జీవాలు రాకుండా ఏర్పాటు చేసే విధంగా చేయాలనేటువంటి ఆలోచనతో నైట్ వాచ్మెన్‌తో ప్రహరీ విషయాన్ని ప్రస్తావించగా ఆయనఆర్థిక సహాయాన్ని ప్రస్తావించగా ఆయన ఆర్థిక సహాయాన్ని అందించడంతో సుమారు రూ.25వేల రూపాయల వ్యయంతో పాఠశాల చుట్టూ ఫెన్సింగ్ ను ఏర్పాటు చేశారు ప్రస్తుతం ఈ ఏర్పాటు వల్ల పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు ఆయనను అభినందించారు.

## ఎమ్మెల్సీని సత్కరించిన కోటేశ్వర రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర పరిశీలకునిగా పి.కోటేశ్వరరెడ్డి నియమితులైన అయిన సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. ఆదివారం నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిరితో పాటు పలువురు వైసీపీ నేతలు కోటేశ్వర రెడ్డికి అభినందనలు తెలియజేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో సర్వేపల్లి, ఆత్మకూరు నియోజకవర్గాల రాష్ట్ర పరిశీలకునిగా నన్ను నియమించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్నేటి కోటేశ్వర్‌రెడ్డి తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అదేశానుసారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ఈ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి మళ్లీ ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటామని తెలిపారు.

## ఉపాధ్యాయులను సత్కరించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ, ఉపాధ్యాయిని అవార్డులు పొందిన వైయస్సార్ టీఏ జిల్లా మహిళా అధ్యక్షురాలు ఎన్.శ్రీలత వైఎస్ఆర్ టిఏ సీనియర్ సభ్యులు కెవి రమణారెడ్డిని, వైఎస్ఆర్ టిఏ ట్రెజరర్ యానాదిరెడ్డిని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదివారం అభినందనలు తెలియజేసి సత్కరించారు. ఉపాధ్యాయ వృత్తిలో వారు మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని చంద్రశేఖర్ రెడ్డి ఆకాంక్షించారు.

# దివ్యాంగ ఉపాధ్యాయులకు సన్మానం



నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక టీవీఎస్ కళ్యాణ సదన్ నందు దివ్యాంగ ఉపాధ్యాయులకు సన్మాన సభను సమదృష్టి క్షమత వికాసం మరియు అనుసంధార మండలి నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో జరిగింది. నెల్లూరు జిల్లాలో వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న దివ్యాంగ ఉపాధ్యాయులకు సన్మానము జరిగింది. ఈ సందర్భంగా వి ఆర్ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ కె అశోక్‌రావు మాట్లాడుతూ.. సమదృష్టి సమత వికాసం కోసం సక్షమ్ పనిచేస్తుంద న్నారు. భారత ప్రాచీన చరిత్రలో అష్టావక్ర మహర్షి స్వామి సురదాస్‌లు దివ్యాంగులైనప్పటికీ తమదంటూ ప్రత్యేకమైన మేధాశక్తిని ప్రపంచానికి తెలియజేశారన్నారు. జ్ఞాన శక్తిని తమ సంకల్ప బలంతో ఆత్మ నిర్భర వ్యక్తులగా సమాజంలో జీవించడం అభినంద నియమ న్నారు. వివిఎస్ యూనివర్సిటీ ఆచార్యులు డాక్టర్ బివిఎస్ భగవాన్ మాట్లాడుతూ.. దక్షిణ భారత దేశంలో మారుమూల ప్రాంతంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మించి ఉపాధ్యాయ వృత్తిలో అంచలంచెలుగా ఎదిగి భారతదేశ అధ్యక్షుడు అయిన సందర్భంగా భారతీయులందరూ ఉపా ధ్యాయ దినోత్సవాన్ని ఆయన జయంతి సంద ర్భంగా జరుపుకోవడం, ఈ సందర్భంగా దివ్యాంగ ఉపాధ్యాయులు లను సత్కరించు కోవడం ఆయనను స్మరించుకోవడమే నని పేర్కొ న్నారు. సాధ్యం కాదనిది సుసాధ్యం చేయడమే దివ్యాంగుడైన తనకు కూడా వర్తిస్తుందన్నారు. చరిత్రలో పైథాగర సిద్ధాంతం పేరుతో గణిత శాస్త్రం చదువుకుంటున్నామని కానీ రెండో శతాబ్దం నుంచి బౌద్ధాయన మహర్షి నిర్వచించిన సిద్ధాంతాన్ని మనము మరిచామని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ ఉపాధ్యాయులందరూ భారతీయ సిద్ధాంతాలను గుర్తించి రాబోయే తరాలకు అందించాలన్నారు. ఆర్‌ఎస్‌ఎస్ సేవా ప్రముఖ్ బి.మల్లికార్జున్‌రెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫిజికల్లీ హ్యాండీ క్యాప్డ్ పర్సన్‌లను దివ్యాంగులుగా ప్రజలందరిచే పిలిపించడం పట్ల ఆయన అభినందనీయుడు అన్నారు. ఈ దివ్యాంగ ఉపాధ్యాయులు ఆయా పాఠశాలలో విద్యార్థులను అత్యుత్తమంగా భావి భారతపౌరులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. కార్య క్రమంలో సక్షం అనుసంధాన మండలి నాయ కులు చెంచురామయ్య జ్యోతిర్మయి చక్రపాణి ఏ.హరిబాబు జె.సురేష్ టి.ఏడుకొండలు ఎన్.రంగయ్య బాలసుబ్రమణ్యం పాల్గొన్న ఈ కార్యక్రమంలో 50 మందికిపైగా దివ్యాంగ ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించారు.

# రైతుల సమస్యలపై 9న వైసీపీ ఆధ్వర్యంలో ర్యాలీ



కావలి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో రైతులు ఎదు ర్కొంటున్న సమస్యలు ముఖ్యంగా యూరియా రైతులు కావలసిన ఎరువుల్లో ఎన్డీఏ ప్రభుత్వం బ్లాక్ మార్కెట్‌ను అవలంబిస్తుందని, రైతులు పడుతున్న ఇబ్బందులపై సెప్టెంబర్ 9వ తేదీన ర్యాలీ నిర్వహించినట్లు వైఎస్ఆర్సిపి కావలి నియోజకవర్గం నాయకులు తెలిపారు. మంగళ వారం కావలి పట్టణంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అక్కడి నుండి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి రైతులకు ఎదురవుతున్న ఎరువుల బ్లాక్ మార్కెట్ పై గిట్టుబాటు ధరలకు సంబంధించిన అంశాల పై ప్రభుత్వాన్ని వ్యతిరేకంగా కావలి ఆర్డీఓకి వినతిపత్రాన్ని అందించడం జరుగుతుందని తెలి పారు. కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి బోగోలు మండల సమ న్వయకర్త మద్దిబోయిన వీరరఘు, అల్లూరు మండల సమన్వయకర్త నీలం సాయి కుమార్, దండా కృష్ణారెడ్డి, రూరల్ మండల అధ్యక్షులు తిరుపతి, మాజీ ఏఎంసి సన్నీ బోయినప్రసాద్, యాదవ్ జంపని రాఘ వులు, కనుమరులపూడి నారాయణ, గ్రంథం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, కనపర్తి రాజా, నెల్లూరు వెంకటేశ్వర్‌రెడ్డి, చెన్నుపాటి ప్రసాద్, కృష్ణారెడ్డి, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జరగబోయే కార్యక్రమాన్ని గురించి చర్చించుకున్నారు.

# పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



నెల్లూరు, మేజర్‌న్యూస్ : ఇమామ్, మౌజాన్‌లకు గత వైసిపి ప్రభుత్వంలో ఇస్తున్న వేతనాలు అమ లు చేయాలని డిమాండ్ చేస్తూ మైనార్టీ నేతలు ఖలీల్ అహ్మద్, హంజా హుస్సేనీ, సిద్దిక్, సమీర్ ఖాన్, మహబూబ్ బాషా, మస్తాన్, యస్థాని, అలీమ్‌తో కలిసి ఆదివారం సిటీ వైసిపి కార్యాల యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభు త్వంలో మైనారిటీలకు సంక్షేమం పూర్తిగా కరు వైందని మైనార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం మసీదుల్లో పనిచేస్తున్న ఇమామ్, మౌజాన్ లకు ప్రభుత్వం వేతనాలు నిలిపివేయడంతో వారు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసిపి ప్రభుత్వం కంటే మిన్నగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అంది స్తానని చెప్పి చంద్రబాబు ప్రజలందరినీ మోసం చేసిన విధంగానే ఈరోజు ముస్లిం మైనార్టీలను కూడా మోసం చేశాడని మండిపడ్డారు. ఇమామ్, మౌజాన్‌లకు వేతనాలు పెంచుతామని చెప్పి వారికి ఇచ్చే జీతాలు కూడా పూర్తిగా నిలిపివేసిన ఘనత చంద్రబాబుదన్నారు. 11నెలల నుంచి వేతనాలు లేక ఇమామ్, మౌజాన్ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఇమామ్, మౌజాన్ లకు పెంచి ఇస్తామన్న వేతాన్ని అమలు చేయాల ని కోరారు. ఈనెల 8వ తేదీన సోమవారం స్పం దన కార్యక్రమంలో ఇమామ్, మౌజాన్‌లు, మైనా ర్టీ నేతలతో కలిసి కలెక్టర్‌కు వినతిపత్రం అందజే యడం జరుగుతుందన్నారు. ఇమామ్, మౌజాన్ డిమాండ్లను ప్రభుత్వానికి పంపి వారికి వేతనాలు దక్కే విధంగా వైఎస్ఆర్సిపి కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ముస్లిం మైనార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన మాలేపాటి



కావలి, మేజర్‌న్యూస్ : కావలి పట్టణంలో ఆర్ఎస్ఆర్ కళ్యాణమండపం నందు ఆదివారం షేక్ మహబూబ్ బాషా కుమారుడి వివాహ కార్యక్రమానికి రాష్ట్ర ఆగ్రో చైర్మన్ మాలేపాటిని కుటుంబ సమేతంగా వెళ్లి ఆహ్వానించడం జరిగింది. వివాహ ఆహ్వానాన్ని అందుకున్న మలేపాటి సుబ్బారాయుడు ముఖ్యఅతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కావలి తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు విభాగం నాయకులు నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు కూడా హాజరవ్వడం ప్రత్యేక తను సంతరించుకుంది.

## బత్తాయి, నిమ్మ, బొప్పాయి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి : మాలకొండయ్య



వింజమూరు, మేజర్‌న్యూస్ : సమాజంలో గ్రామీణ ప్రాంతం రైతు సోదరులు ఆరుగాలం కష్టపడి మెట్ట ప్రాంత పొలాల్లో పండించిన బత్తాయి, బొప్పాయి, నిమ్మ రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించాలని కావలి డివిజన్ రైతు సంఘాల సమైక్య అధ్యక్షులు ఎం. మాలకొండ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని మెట్ట ప్రాంతాలైన కందుకూరు కావలి ఉదయగిరి ఆత్మకూరు రైతు సోదరులు పెట్టుబడులు పెట్టి కష్టం చేసి పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక అతి తక్కువ రేట్లకు అమ్ముకొని నష్టాలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉద్యానవన శాఖ అధికారులు ప్రభుత్వం గుర్తించి రైతు బజార్లో అమ్ముకోవడానికి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీతో మినీ లారీలను రైతులకు ఇవ్వ గలిగితే తెలిపారు. బయట అమ్ముకొని నష్టపోకుండా ఉండగలుగుతారని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మార్కెటింగ్ శాఖ సంయుక్తంగా కలిసిరైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడానికి కృషి చేసి రైతులను ఆదుకొని నష్టాలనుండి కాపాడాలని కోరారు.

## నగరంలో అరాకొరగా చెట్లు

- మొక్కుబడిగా మొక్కలు నాటే కార్యక్రమాలు
- ఎండలతో సతమతమవుతున్న జనం



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరంలో పచ్చదనం లోపించింది. రోడ్లకు ఇరువైపులా చెట్లు సరిపడినంతగా కనిపిం చడంలేదు. సెప్టెంబర్ నెల అయినా ఎండలు అదరగొడుతున్నాయి. దీంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఒకటే ఉక్కపోత. ఉదయం పది గంటలనుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఇదే పరిస్థితి. ఇళ్లలో ఏసీలు, తత్ఫలితంగా కరెంటు బాదుడు తప్పడంలేదు. ఈభిన్నమైన వాతా వరణంతో రాత్రుళ్ళు సైతం ఉడకపోతే. నగరంలో చెట్లు తగినన్ని ఉండి ఉంటే కొంత మెరుగ్గా ఉండేది. పగటి వేళల్లో ఎక్కడ చెట్లు కనిపిస్తాయా, వెళ్ళి సేద తీరాలని ప్రజలకు వెదుకులాట తప్పడం లేదు. ఇకనైనా అధి కారులు స్పందించి అవసరమైన చోట్ల మొక్కలు నాటే కార్యక్రమం చేపడి తేగాని పరిస్థితులు మెరుగయ్యే అవకాశం లేదు. రోడ్ల విస్తరణలో భాగం గా గతంలో పలుచోట్ల చెట్లను తొలగించారు. అక్కడ తిరిగి మొక్కలు నాటకపోవడంతో ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి. నెల్లూరు రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో చెట్లు పూర్తిస్థాయిలో లేకపోవడం విశేషం. నగరపాలక సంస్థ, ఫారెస్ట్ అధికారులు సమన్వయంతో పనిచేసి అవస రమైన చోట్ల మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఆక్రమణలో నెర్రి కాలువ..

- డ్రైనేజి కాలువగా ఉన్న పంట కాలువ ..
- చోద్యం చూస్తున్న ఇరిగేషన్ అధికారులు..





**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట, దొరవారి సత్రం, తడ మండలాల పరిధిలోని సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం, మండలాల రైతుల కోసం కాళంగి నది నుండి నీటిని నెర్రి కాలువ కు విడుదల చేస్తారు. ఆ నీటితో రైతులు పంట పొలాలకు ఉపయోగించు కుంటారు. అయితే ఆ నెర్రి కాలువ ఆక్రమణలకు గురై కాలువ కాస్త కుదించుకు పోయింది. చర్చికి సంబంధించిన స్థలాలు బారెడు కొని జానడు నెర్రి కాలువను ఆక్రమించు కొని హెూటల్ యజమానులు దర్జాగా నిర్మాణాలు చేపట్టినప్పటికి అందు బాటులో ఉన్న ఇరిగేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారు అన్న విమర్శలు రైతులు నోట వినిపిస్తున్నాయి. నెర్రి కాలువ ను ఆక్రమణ దారుల నుండి విడిపించి రైతులకు న్యాయం చేయాలని గతంలో ఎన్నో సార్లు ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ వెర్రి కాలువ వినాయగుడి బ్రిడ్జికి పడమర, దక్షణం, ఇరువైపుల బడా నేతలు ఆక్రమించి భవ నాలు నిర్మించినప్పటికి అధికారులు మాత్రం నెర్రి కాలువకు సంబందించి ఇప్పటికి కొలతలు చేపట్టక పోవడం విశేషం. రైతులు సాగు నీటి కోసం ప్రతి సారి గగ్గోలు పెడుతున్న అధికారులు, ప్రజాప్రతినిధులు ఆక్రమణ పై ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పంట కాలువ కాస్తా డ్రైనేజి కాలుగా మారి చెత్తతో పేరుకు పోయి నప్పటికి అధికారులు మాత్రం పూడికను తొలిగించే ప్రయత్నం చేపట్టడం లేదని రైతులు వాపోతున్నారు. గతంలో కురిసిన బారీ వర్షాలకు లూథరన్ చర్చి కాంపౌండ్ వెనక బాగాన గండి పడి చర్చకి సంబందిన కమ్యూనిటీ హాలు దెబ్బ తినడంతో చర్చి ఫాదర్ నాయకులకు, అధికారులకు విన్నవించు కోవడంతో స్థానిక ఎమ్మెల్యే సహకారంతో నిదులు మంజూరు చేయడంతో పనులు చేపట్టారు. ఇక నైనా సంబందిత అధికారులు చొరవ తీసుకుని ఆక్రమణలో ఉన్న కాలువను స్వాధీనం చేసుకుని కాలువలో పేరుకు పోయిన చెత్తను తొలిగించి రైతులకు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

## శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న రాష్ట్ర ప్లానింగ్ అధికారి



**కార్వేటినగరం (మేజర్‌న్యూస్):**

కార్వేటి నగరం నగరం చెరువు వద్ద వెలసిన శిష్టా సౌందర్యవల్లి సమేత సదాశివేశ్వర స్వా మి ఆదివారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, శ్రీనివాసులు మంగళగిరి డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ వారు ఆలయాన్ని సందర్శించి అనంతరం తీర్థప్రసాదాలు ఆలయ కమిటీ అధ్యక్షులు కోదండ పాణి మొదలియార్ అందజేశారు. ఇతని వెంట ప్లానింగ్ అధికారి బాలసుబ్రమణ్యం దేవేంద్ర పిల్లై రాజ్ కుమార్ విచ్చేసి దర్శన అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు వారికి ఆలయ కమిటీ తరపున ఘనంగా సత్కరించినారు.

## కోదండరాం స్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతం పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటినగరం పంచాయతీ బౌండ్ వీధి వెలసినశ్రీ హనుమత్ లక్ష్మణ సీతా సమేత శ్రీ కోదండ రామ స్వామి ఆలయము నందు ఆదివారం ఆల యంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కేతు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతము వైభవంగా వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ప్రతిరోజు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## గ్రహణం సందర్భంగా వేణుగోపాలస్వామి ఆలయం మూత



**కార్వేటినగరం (మేజర్ న్యూస్) :** కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత సంతాన శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు నుంచి సోమవారం ఉదయం5 30 గంటల వరకు ఆలయ ముసి వేస్తున్నట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. తిరిగి సోమవారం దర్శనం ఉంటుందని తెలిపారు.

## పెద్దపంజాణిలో నేటి నుండి యూరియా పంపిణీ

**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండల రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి హేమలత తెలిపారు. నేడు శంకరరాయల పేట, రాజుపల్లి, బట్టందొడ్డి, తుర్లపల్లి, కొలతూరు, లింగాపురం పెద్దపంజాణి లలో, 9వ తేదీ వీరపల్లి, నాగిరెడ్డిపల్లి, పెద్దకాప్పల్లి లలోని రైతు సేవ కేంద్రాలలో యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.వరి పంట పిలకలు పెట్టే దశలో ఎకరా 1కి 30 కిలోగ్రాములు యూరియా మాత్రమే అవసరమని, వరి సాగు చేసి యూరియా అవసరం ఉన్న రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారూ పాసు బుక్, మొబైల్ ఫోన్ తో రైతు సేవ కేంద్రాలలో సంప్రదించాలన్నారు.

## యూరియాను సక్రమంగా వినియోగించుకోవాలి-ఏవో



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** రైతులు యూరియాను సక్రమంగా వినియోగించుకోవాలని వెదురుకుప్పం వ్యవసాయ అధికారిని వనిత రైతులను కోరారు. వెదురుకుప్పం మండలంనకు సంబంధించి యూరియా నిల్వలు అన్ని రైతు సేవా కేంద్రాలను క్లస్టర్లుగా విభజించి రైతు సేవా క్లస్టర్లకు యూరియాను సరఫరా చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఆళ్ల మడుగు 6.75 మెట్రిక్ టన్నులు, బొమ్మైపల్లి కి 6.75 మెట్రిక్ టన్నులు, వెదురుకుప్పం, బ్రాహ్మణపల్లి, పెరుమాళ్ళపల్లి లకు 13.5 మెట్రిక్ టన్నులు, పాత గుంట, నల్ల వెంగనపల్లి, జక్కీ దొనకు 13.5 మెట్రిక్ టన్నులు, కొమరగుంట, పచ్చికాపలం, మాంబేడు లకు 13.5 మెట్రిక్ టన్నులు, తిరుమలయ్య పల్లి కి 6.75 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని ఆమె తెలిపారు. యూరియా కావలసినటువంటి రైతులు వారి యొక్క ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ పుస్తకం తీసుకుని రైతులకు అందుబాటులో ఉన్నటువంటి రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లి యూరియాను కొనుగోలు చేసుకోవాలని కోరారు. రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురైతే మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలని ఆమె కోరారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా వార్షికోత్సవ సంబరాలు




**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బ్యాంక్ 120 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం ఖాతాదారులతో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నరసింహారెడ్డి, బ్యాంక్ సిబ్బంది లీనా, మౌనిక, ఉమా, శ్రీనివాసులు, మోహన్ ,విజయ్, నాగ ,వినోద్, సతీష్, బిఎస్ఏ హేమ్ కుమార్, ఖాతాదారులు పాల్గొన్నారు. బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ.... గత 120 సంవత్సరాలు ఖాతాదారులకు మా బ్యాంకు చాలా ఉపయోగపడిందని, అలాగే ఖాతాదారులు కలలు నెరవేరుస్తున్న మా బ్యాంకు సిబ్బందికి ప్రత్యేక శుభాకాంక్షలు చెప్పారు. ఈ విజయాన్ని కారణమైన ఖాతాదారులకు ప్రతేక ధన్యవాదాలు తెలిపారు.

## నవోదయ ప్రవేశాల దరఖాస్తులకు 23 వరకు గడువు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** 2026-27 విద్యా సంవత్సరానికి జాతీయ స్థాయిలో 6వ, 9వ తరగతిలో నవోదయ ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు ఈనెల 23వ తేదీ చివరి గడువుగా నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు విడుదల చేసింది. గతంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ.. విశ్వంలో నవోదయ ప్రవేశాలకు శిక్షణ పొందిన ఎంతో మంది 100 శాతం సీట్లు సాధించారని తెలిపారు. పోటీ పరీక్షలకు సంబంధించిన వివరాలుకు ఈ క్రింది 8688888802, 93999 76999 సంప్రదించాలని కోరారు.

## నగరి గంగ జాతర - గరిగ ఉత్సవం ప్రారంభం

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి గంగ జాతర సాంప్రదాయ ఆచార వ్యవహారాల్లో భాగంగా గంగమ్మ తల్లికి ప్రీతికరమైన గరిగ ఉత్సవం ఆదివారం ఉదయం 8 తలారి వీధి గంగమ్మ గుడి వద్ద ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆదివారం నుండి నగరి పట్టణం పురవీధులలో గంగమ్మ గరిగ ఊరేగింపు జరుగుతుంది.



# లైఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ మోడల్ వర్సిటీగా పద్మావతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసే ప్రక్రియలో పద్మావతి మహిళా యూనివర్సిటీ నోడల్ విద్యాసంస్థగా మారడం అభినందనీయమని విసి ఉమ తెలిపారు. పీఎం ఉష సహకారంతో జీవన నైపుణ్యాలపై మూడు రోజుల సదస్సు ఆదివారం బోధనా సిబ్బందికి ధృతి హాల్లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆమె ఉపకులపతి ప్రొఫెసర్ ఉమ వెన్నం హాజరై మాట్లాడుతూ చాలామంది విద్యార్థులు జీవన నైపుణ్యాలను అలవర్చుకోవడంలో వెనకబడి ఉన్నారని, నిమ్హాన్స్ కొలాబరేషన్ తో లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ రాష్ట్రమంతా అందించడానికి మహిళా యూనివర్సిటీని ఈ విషయంలో నోడల్ విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. అలాగే మాజీ రిజిస్టర్ సీనియర్ కన్సల్టెంట్ నిమ్హాన్స్ డాక్టర్ శేఖర్ మాట్లాడుతూ జీవన నైపుణ్యాలు అంటే ఏమిటి వీటి ప్రాముఖ్యత నేటి విద్యార్థులు బాలబాలికలు వీటి విషయంలో ఎలా వెనుకబడి ఉన్నారో కుటుంబాలనే పద్యం ఎలాంటి పాత్రపై వివరించారు. డాక్టర్ సంజీవ్ కుమార్ ట్రైనీలతో వివిధ రకాల ప్రక్రియల చేయించారు. రిజిస్టర్ ప్రొఫెసర్ రజిని, పీ.ఎం.ఉష కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వాణి సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జాన్ సుష్మా, డాక్టర్ భార్గవి, 38 మంది ఎస్.పి.ఎం.వి.వి. బోధన సిబ్బంది పాల్గొన్నారు.



# డీఏ మంజూరు చేయండి

- ఉద్యోగుల వైపు ప్రభుత్వం అడుగులు వేయాలి
- పీఆర్‌సీ కమిషనర్ నియామకం పెండింగ్ బిల్లులపై చర్యలు తీసుకోండి
- ఏపీ ఎన్‌జీజీవో అధ్యక్షులు, ఏపీ జేఏసీ ఛైర్మన్ ఎ.విద్యాసాగర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులు నిర్మాణాత్మక సహకారం అందిస్తున్నారని, గత ప్రభుత్వం ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేసిందని, అయితే కూటమి ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులకు దసరా కానుకగా డీఏ మంజూరు చేయాలని ఏపీ ఎన్‌జీజీవో అధ్యక్షులు, ఏపీ జేఏసీ ఛైర్మన్ ఎ.విద్యాసాగర్ విజ్ఞప్తి చేశారు. ఎల్‌ఐసి రోడ్డులోని ఎన్‌జీవో హోమ్‌లో ఏర్పాటుచేసిన సమావేశం అనంతరం విద్యాసాగర్ మీడియాతో మాట్లాడారు. ఆరు నెలలకు ఒకసారి ఇవ్వాల్సిన డీఏ మంజూరు కావడం లేదని, ఇప్పటికే నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. నూతన ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు పూర్తి కావస్తున్నా ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులు తమకు రావాల్సిన బకాయిల విషయంలోగానీ అపరిష్కృతంగా ఉన్న సమస్యలనుగానీ పరిష్కరించాలని వత్తిడి చేయలేదని గుర్తు చేశారు. ప్రభుత్వం తమను పట్టించుకోవడం లేదేమో అన్న ఆందోళనలో ఉద్యోగులు ఉన్నారని పేర్కొన్నారు. 25 నెలలు గడుస్తున్నా వేతన సవరణ కమిషన్ వేయకపోవడంపై ఉద్యోగుల్లో అసంతృప్తి ఉందన్నారు. ఉద్యోగులు, పెన్షనర్లకు న్యాయం జరిగేలా తక్షణమే కొత్త కమిషనర్ నియామకం చేపట్టాలన్నారు. వీటితోపాటుగా రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, సరెండర్ లీవ్ మొత్తాలు మొదలైనవి తక్షణమే విడుదల చేయాలన్నారు. జూన్ 2014 లోపు నియమించబడి మిగిలిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు ఏపీ ఎన్జీవో రాష్ట్ర సంఘం డిమాండ్ మేరకు ప్రభుత్వం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిరహించడం జరిగిందన్నారు.

### జిల్లా అడహాక్ కమిటీ ఏర్పాటు

తిరుపతి జిల్లా సమావేశంలో జిల్లా ఆడహాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఛైర్మెన్ గా యస్ సురేష్ బాబు, కోకన్వీనర్ గా సి రఘు, కోశాధికారి గా వి.లలిత కుమార్, కమిటీ సభ్యులుగా చెంచు రత్నం పణింద్ర జనార్దనయ్య ఉపాధ్యక్షులుగా శవణ్ కుమార్ ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.జగదీశ్వరరావు,,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై ప్రసాద్ యాదవ్,కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీ నివాసులు, నెల్లూరు జిల్లా అధ్యక్షులు యం పెంచల్ రావు, జిల్లా కార్యదర్శి జి రామకృష్ణ. తిరుపతి తాలూకా అధ్యక్షులు యస్ సురేష్ బాబు, కార్యదర్శి బాలాజీ మరియు జిల్లా నాయకులు అన్ని తాలూకా కార్వర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపుకు విశేష స్పందన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మహిళ అభ్యుదయ సేవా సంఘం, డిఎన్ఆర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యం లో న్యూ ఇందిరా నగర్ లో నిర్వహించిన మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాపూర్ ప్రసాద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్ టి వి నగర్‌లో పారిశుద్ధి కార్మికులు నివసిస్తున్నారని, ఈ ప్రాంతంలో ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, లేని పక్షంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. నిరంతరం నగర ప్రజల శ్రేయస్ కోసం శ్రమిస్తున్న పారిశుద్ధి కార్మికులు దేవుడితో సమానమని చెప్పారు. సమాజానికి నిరంతరం కృషి చేస్తున్న కార్మికులను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో డిఎన్ ఆర్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది, మహిళా సంఘం ప్రెసిడెంట్ సరళ కుమారి, వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ, ట్రెజరర్ మర్లపాటి శాలిని, ప్రభు, ప్రజలు పాల్గొన్నారు.

## యాదమరిలో నేడు యూరియా పంపిణీ

**యాదమరి, మేజర్ న్యూస్:** యాదమరి మండలంలోని నేడు యూరియా పంపిణీ జరగనుందని ఏఓ దీప చెప్పారు.మండల పరిధిలోని బోడగుట ్టపల్లి, 184 గొల్లపల్లి ఆరేస్కెలలో ఉదయం నుంచి రైతులకు యూరియా అందించనున్నమని అన్నారు. అవసరం ఉన్న రైతులు పట్టాదారు పాసుపుస్తకంతో పాటూ ఆధార కార్డు తీసుకురావాలని పేర్కొన్నారు. జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని మిగిలిన చోట్ల యూరియా పంపిణీ జరుగనున్నదని తెలిపారు.

## చండీహోమం అనంతరం చంద్రగ్రహణం సందర్బంగా బోయకొండ గంగమ్మ దేవస్థానం మూసివేత



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ దేవస్థానం నందు పౌర్ణమి సందర్భంగా చండీ హోమం నిర్వహించారు భక్తి శ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కార్యనిర్వాహణాధికారి ఏకాంబరం ఆద్వర్యం లో జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ప్రధాన అర్చకులు చండీహోమం విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం అమ్మవాని ఆలయాన్ని గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు అధికారులు మూసివేసారు. సోమవారం ఉదయం ఐదు గంటలకు ఆలయ ప్రాంగణంలో శుద్ధిచేసిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం కల్పిస్తామని ఆలయ కార్యనిర్వాహణాధికారి, ఉప కమీషనర్ ఏకాంబరం తెలియజేశారు.

## నారాయణలో రాష్ట్రస్థాయి చెస్ టోర్నమెంట్



**గూడూరు, మేజర్ న్యూస్** ఆంధ్ర చెస్ అసోసియేషన్ తిరుపతి చెస్ అసోసియేషన్ సహకారంతో, రాయ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఆదివారం గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ లో రాష్ట్రం మొత్తం లోని వివిధ జిల్లాల నుంచి మొత్తం 194 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. టోర్నమెంట్ డైరెక్టర్ గా షేక్ షరీఫా, చీఫ్ అర్బిటర్ గా బాలాజి చౌదరి వ్యవహరించారు. ముఖ్య అతిధిలుగా గూడూరు డిఎస్పీ గీతాకుమారి విజేతలకు బహుమతులు అందించారు. ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ రవి ప్రసాద్, ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ ఫణి కుమార్, రాయ్ చెస్ అకాడమీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ అజీజ్, తిరుపతి చెస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస సూరి, గూడూరు చెస్ అసోసియేషన్ అధ్యక్షులు నరేంద్రనాథ్ చౌదరి, కార్యదర్శి రవిబాబు పాల్గొన్నారు. అర్బిటర్లుగా మౌనిక, ఆనంద్ నాయక్, కిరణ్ కుమార్, విష్ణు, ఎస్ఆర్ దినేష్, రవి కుమార్, మోహన్, వసీమ్, హసీనా, సునీత వడ్లమూడి వ్యవహరించారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల 2వ జిల్లా మహాసభ



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట వేదనపర్తి సుందర్ రామిరెడ్డి భవన్ సిఐటియు కార్యాలయంలో మధ్యాహ్న భోజన కార్మికుల రెండో జిల్లా మహాసభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ రంగాల్లో అన్నిట్లో కల్లా మిడ్ డే మీల్స్ రంగం ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ మిడ్ డే మీల్స్ వారిని పట్టించు కోకపోవడం విడ్డూరంగా ఉందని అతి తక్కువ జీతంతో పనిచేస్తున్నా అయినా వారిపై రాజకీయ వేధింపులు అధికంగా ఉన్నాయని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మునిరాజా శివకవి ముకుంద మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యలపై పోరాటాలు చేసి సమస్యలు సాగు చేసుకోవాలని అందుకే ఈ మహాసభ వేదిక చేసుకుని సమస్యలపై పోరాడే అందుకు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని నూతన కమిటీని ఏర్పాటు చేశారు 13 మందితో ఏర్పాటు చేశారు కార్యదర్శు గా కే విజయమ్మ అధ్యక్షులు ఎస్.కె పజీరియా ట్రెజరరు కే వాణిమ్మ ఉపాధ్యక్షులు జయమ్మ కళ్యాణి సహాయ కార్యదర్శులుగా సుగుణమ్మ లక్ష్మి మల్లికార్జున్ వెంకటేశ్వర్లు ప్రమీలమ్మ భారతి నిర్మలమ్మ విమాలమ్మ ముఖ్య అతిథులుగా ప్రాజెక్ట్ కార్యదర్శి నెలవల శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9న వైసీపీ ఆధ్వర్యంలో రైతు పోరు

**గూడూరు, మేజర్ న్యూస్** అన్నదాతల కష్టాలపై రైతు పోరు కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ని గూడూరు లోని సనత్ నగర్ నందు గల నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైసిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ,గూడూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ మేరుగ మురళీధర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి మెరుగ మురళీధర్ మీడియా తో మాట్లాడం జరిగింది. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటుగా అన్నదాతలు పాల్గొని జయప్రదం చేయాలి అని కోరారు. ఈ కార్యక్రమములో గూడూరు పట్టణ అధ్యక్షులు, మండల కన్వీనర్లు,గూడూరు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# గ్రామస్థాయి నుంచి బలోపేతం దిశగా వైకాపా : వజ్ర భాస్కర్‌రెడ్డి



**చౌడేపల్లి రూరల్ మేజర్ న్యూస్:** వైయస్ కాంగ్రెస్ పార్టీని గ్రామీణ ప్రాంతాల్లో మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుందామని వైకాపా సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు వజ్ర భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల స్థాయిలో గడ్డం వారి పల్లి రోడ్డు లోని బైసాని కళ్యాణమండపంలో వైసిపి నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రతి గ్రామంలోనూ వైకాపా కు ప్రాతినిధ్యం వహించేలా నియమించుకోవా ల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యువకుల నుంచి రైతుల వరకు ప్రతి ఒక్కరిని కమిటీలో భాగస్వాములుగా చేసి వారి ద్వారా రాబోయే కాలంలో వైకాపా ఎలాంటి ఎన్నికలకు వెళ్లిన అత్యధిక మెజార్టీతో గెలిపించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ల ఆదేశాలు ఉన్నాయన్నారు దీంతో రాష్ట్రంలోనే పుంగునూరును ఆదర్శవంతంగా తీసుకోవాలనే ఉద్దేశం వైకాపా అధిష్టానం భావిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ అకుంఠిత దీక్షతో పనిచేసి వైకాపాకు ఎదురుగా నిలచే ఏ పార్టీకైనా డిపాజిట్లు గల్లంతు అయ్యేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ముఖ్యంగా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు గల్లంతయ్యేలా చూడాలని కనీసం డిపాజిట్లు కూడా రాకుండా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసి వైకాపాను గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పార్టీ విధి విధానాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఉపాధ్యక్షుడు దామోదర్ రాజు మండల పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి ఉపాధ్యక్షుడు జంగాలపల్లి రమణ, రాష్ట్ర వైకాపా నాయకులు మిద్దింటి కిషోర్, కళ్యాణ్ భరత్, చౌడేపల్లి మండల ఇన్చార్జి చంగారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహులు యాదవ్, సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు, కూరపర్తి అంజిబాబు, రుక్మిణమ్మ వెంకటరెడ్డి, అనుప్రియ, భాస్కర, హరీష్ రాయల్ ,పవన్ రాయల్, సుబ్రమణ్యాం రాజు, రవి చంద్రారెడ్డి, షంషీర్ భాష, శ్రీరాములు, రాంబాణం శ్రీనివాసులు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రగ్రహణ ప్రభావం ఆలయాల సంప్రోక్షణ



**జొన్నవాడ క్షేత్రంలో :** నెల్లూరులోని జొన్నవాడ క్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం నందు సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు అర్చకులు ఆలయం తలుపులు శాస్త్రోక్తంగా మూసివేశారు. గ్రహణం అనంతరం ఈరోజు ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ, శ్రీవార్లకు నిత్య కైంకర్యములు నిర్వహించి ఉదయం 7.30 గంటల నుండి భక్తులకు శ్రీవార్ల దర్శనం కల్పించబడునని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

**రంగనాథుని ఆలయంలో :** నెల్లూరు రంగ నాయకులపేటలో వేంచేసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు ఆది వారం చంద్రగ్రహణం సందర్భంగా మధ్యాహ్నం 11 గంటల వరకు శ్రీ స్వామి వారి దర్శనము జరిగినది. దేవస్థానం నందు పవిత్రోత్సవాలు జరుగుచున్నందున సాయంత్రం 5 గంటల వరకు హెూమాలు, దర్శనాలు జరిగాయి. తదుపరి దేవస్థానం మూసివేసి ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ స్వామి వారి దేవస్థానంను శుద్ధి చేసి తదుపరి నిత్య సేవా కార్యక్రమాలు జరుపబడును అని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి తెలిపారు.

**మూలస్థానేశ్వరుని ఆలయంలో :** నెల్లూరు మూలాపేట లో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఆదివారం చంద్ర గ్రహణం కారణముగా మధ్యాహ్నం దేవస్థానం మూసివేశారు. మరల తిరిగి సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ స్వామి వారికి సంప్రోక్షణ చేసి పునర్దర్శనం, అభిషేకం అనంతరం భక్తులకు దర్శనం జరుగునని కార్యనిర్వహణాధికారి అర్వ భూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలియచేశారు.

**శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో :** స్వస్తిశ్రీ చాంద్రమాన విశ్వావసు నామ సంవత్సర భాద్రపదమాసం పౌర్ణమి సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం 4.30 గంటలకు ఆలయం మూసివేసారు.తిరిగి సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి ఆలయ శుద్ధి, దేవతామూర్తుల స్నపనం అనంతరం ఉదయం 8 గంటలకు మహానివేధన షోడ శోపచార పూజలు అనంతరం నిత్య నైమిత్యక పూజలు అనంతరం భక్తులకు శ్రీ అమ్మవారి సర్వదర్శనం ఉండునని సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :





# ఆత్మకూరుకు పట్టణశోభ యోగం ఎన్నటికో..

▸ అన్నీ ఉన్నా.. అల్లుడినోట్లో శనిచందం.. ▸ అటు వక్ఫ్.. ఇటు ఎండోమెంట్..





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు అనాదిగా పట్టణం.. నాడు తాలూకాకేంద్రం, నేడు రెవిన్యూ డివిజన్‌కేంద్రం.. మెయిన్‌రోడ్డును గతంలో మంత్రి ఆనం చొరవతో విస్తరించారు.. సెంట్రల్‌లైటింగ్, డివైడర్లు ఏర్పాటు.. మంచి విద్యా,వైద్య సదుపాయాలు కల్పించి అధునాతన భవనాలు నిర్మించారు.. వ్యాపారసంస్థలు ఆధునీకరించారు.. అన్నిశాఖల కార్యాలయాలు, జిల్లా ప్రభుత్వ వైద్యశాల.. అయితే అన్నీ ఉన్నా అల్లుడినోట్లో శనిచందంగా మెయిన్‌రోడ్డుకిరువైపులా వక్ఫ్‌స్థలాలు, ఎండోమెంట్ స్థలాలు ఉండడంతో పట్టణ శోభతలపించడం లేదు. రోడ్డు కిరువైపులా పెద్ద హెూటళ్ళు, దుకాణాలు, షోరూమ్‌లు ఏర్పాటు చేసుకునే పరిస్థితి లేనందున చిన్నపాటి రేకులషెడ్లలో దుకాణాలు ఏర్పాటుచేసుకొని వ్యాపారాలు సాగిస్తుంటారు. డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా లేదు. పంటకాలువలు కూడా పూడిపోయి ఉన్నాయి. రోడ్లమీద గోవులు, మేకలు, కుక్కలు, సంచరిస్తుంటాయి. పట్టణ నడిబొడ్డున మున్సిపల్ బస్టాండును అధునాతనంగా నిర్మించినా అక్కడ కనీసవసతులు లేవు. త్రాగునీటికి ఇబ్బందిపడుతుండగా నిత్యాన్నదాత కంచిపరమేశ్వరరెడ్డి త్రాగునీటిని సరఫరాచేస్తున్నారు. అక్కడ ఫలహారశాలకానీ, హెూటల్‌కానీ లేవు. పట్టణంలో ఒక తిప్ప ఉండగా ఆతిప్పపై పలు ప్రభుత్వ కార్యాలయాలు, నివాసగృహాలు ఉండగా పట్టణాన్ని రాత్రివేళ ఊరివెలుపలినుండి చూస్తుంటే లైటింగ్‌తో ఆకర్షణీయంగా కన్పిస్తుంటుంది. కానీ పట్టణంలోకి వస్తే ఆశోభ కానరావడం లేదు. చెరువువద్ద సుందరీకరణకు మంత్రి ఆనం చర్యలు తీసుకోనున్నారు. కానీ పట్టణంలో ఇతర పట్టణాల్లోలాగా ఆకర్షణీయంగా షోరూమ్‌లు, హెూటళ్లు ఏర్పాటుచేసుకునే పరిస్తితి లేదు. మెయిన్‌రోడ్డుకు ఒక వైపు వక్ఫ్‌స్థలం, మరో వైపు ఎండోమెంట్ స్థలం ఉన్నందున దుకాణాల ఏర్పాటుకు వీలుకావడంలేదు. పట్టణంలోని కొన్నిప్రాంతాల్లో గతంలో పొలాలుగా ఉన్నవాటిని పలువురు స్థలాలుగా కొనుగోలు చేసి అధునాతన భవనాలు నిర్మించుకున్నారు. కానీ ప్రధానరహదారి మాత్రం అధునీకరణ కావడం లేదు. మంత్రి, అధికారులు చొరవచూపి వక్ఫ్, ఎండోమెంట్ స్థలాలను కొంతమేరకు భవనాల నిర్మాణాలకు అనుమతి సాధిస్తే మెయిన్‌రోడ్డు సుందరంగా ఆకర్షణీయంగా మారగలదని పలువురు భావిస్తున్నారు. మరి అలాంటి చర్యలు చేపడతారేమో చూడాల్సి ఉంది.

సూర్య

విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

9000118811, 9000483583

## రంగనాథుని పవిత్రోత్సవాల ఏడవ రోజు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రంగనాయకులపేటలో వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం నందు పవిత్రోత్సవాలు సందర్భంగా ఏడవ రోజు ఆదివారం ఉదయం 9.30 గంటలకు నిత్యహెూమాలు, 11.30 గంటలకు తీర్ధప్రసాద వినియోగం నిర్వహించడం జరిగింది. సాయంత్రం 4 గంటలకు పూర్ణాహుతి, తిరుమంజనం, తీర్ధ ప్రసాద వినియోగం, మహాకుంభప్రోక్షణ నిర్వహించారు. ఉభయకర్తలు 'పోలూరు సుబ్బయ్య, పద్మావతమ్మ, నెల్లూరు' వారు వ్యవహరించారు. ఈ కార్యక్రమంకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆళ్ళ శ్రీనివాస రెడ్డి, దేవస్థాన అర్చకులు, సిబ్బంది, భక్తులు కార్యక్రమం నందు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పర్వత రెడ్డికి కృతజ్ఞతలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వైసీపీ నగర కార్యాలయంలో వైఎస్ఆర్సీపి మేధావులు ఫోరం నగర అధ్యక్షులుగా నియమితులైన సుమధుర 200 మంది యువతతో వైఎస్ఆర్సీపి సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని ఆదివారం కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం సుమధర్‌కు ఎమ్మెల్సీ అభినందనలు తెలియజేశారు. తనను గుర్తించి ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పదవి ఇవ్వడం ఎంతో సంతోషకరమని రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని నెల్లూరు నగర నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని సుమధర్ తెలిపారు.